



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 12 మే 2025

పేజీలు 8


# ఇసుకాసురులు...

- ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ రవాణా
- అడ్డగోలుగా తవ్వకాలు,,,,
- నిబంధనలకు పాతర,,,
- పెనగలూరు మండలంలో ఇసుక విధానం ఎక్కడ?
- దోచుకున్నోడికి దోచుకున్నంత,,,
- రీచుల పేరుతో ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు,,,
- నిత్యం యంత్రాల మోత,,,,
- అధికారం ఒత్తిడితో అధికారుల వెనుకడుగు,,,,

దోచుకున్న వాడికి దోచుకున్నంతలా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో మంచి లాభాలు వచ్చే వ్యాపారంలో మొదటిది ఇసుకే. గత ప్రభుత్వం ఇసుక విధానానికి వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పేరుతో విధానాన్ని తీసుకువచ్చి, కూలీలు రవాణాకు మాత్రమే చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినా మొదట్లో ఈ విధానాన్ని కొద్ది రోజులు అమలు చేశారు కానీ తర్వాత మాత్రం ఎవరికి వారే యమునా తీరే అనేలా పరిస్థితి తయారయింది. అది ఎంతలా అంటే రీచుల పేరుతో ఎక్కడపడితే అక్కడ అడ్డగోలుగా ఇసుక దోపిడీ జరుగుతున్న ఎవ్వరు పట్టించుకోనంతగా,,



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ప్రస్తుతం అందరి చూపు ఇసుకపై పడింది. ఒక ఇసుక రీచ్ దక్కించుకుంటే చాలు లైఫ్ స్టెటిలైపోతుందనే పరిస్థితికి చాలామంది వచ్చేసారంటే మరి ఈ ఇసుక వ్యాపారం ఎలా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు. సామాన్యులకైతే మిగతా 2లో






# ఆత్మీయ విందులో చమర్తి

**-పలు విందు కార్యక్రమాల్లో పాల్గొన్న చమర్తి**

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఆదివారం రాజంపేట నియోజకవర్గంలో పర్యటిస్తూ పలుచోట్ల పలువురి ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆత్మీయ విందులో పాల్గొన్నారు.రాజంపేట కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్ ఆహ్వానం మేరకు తెలుగు తమ్ముళ్లతో కలిసి హాజరైన రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హాజరవడం జరిగినది. అనంతరం వారిచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొని పలువురుని ఆప్యాయంగా పలకరించడం జరిగినది.అలాగే వీరబల్లి మండలం గురప్ప గారి పల్లి గ్రామం చిన్న గంగమ్మ జాతర సందర్భంగా ముద్దనూరు రామకృష్ణంరాజు మరియు అమరేశ్వరరాజు ఆహ్వానం మేరకు హాజరై వారిచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మిగతా 2లో



# జగన్ హయాంలో ఆలయాలకు మహర్దశ

- -మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో సంబేపల్లె మండలంలో 6 పెద్ద ఆలయాల నిర్మాణాలకు రూ 5.46 కోట్లు,
- - శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 15 ఆలయాలకు రూ.1.60 కోట్ల నిధులు,
- -మొత్తం కలిపి రూ 7.26 కోట్లను మంజూరు చేయించిన శ్రీకాంత్ రెడ్డి
- -ప్రభుత్వ నిధులతో పాటు దాతలు,భక్తుల సహకారం తో మండలంలో ఉట్టిపడుతున్న ఆధ్యాత్మిక శోభ
- -ఆలయాల అభివృద్ధికి శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషిని మననం చేసుకుంటున్న సంబేపల్లె మండల ప్రజలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
రాజుల కాలంలో శ్రీకృష్ణదేవరాయలు ఊరూరా గుడులు,గోపురాలు నిర్మించేవారని విన్నాం. ఇప్పుడు అభినవ శ్రీకృష్ణదేవ రాయలుగా రాష్ట్ర స్థాయిలో మాజీ సీఎం జగన్, రాయచోటి నియోజకవర్గ స్థాయిలో గడికోట శ్రీకాంత్ రెడ్డి లు పేరొందారు. నియోజక వర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, పట్టుదల, కృషితో రాయచోటి నియోజక వర్గ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గత జగన్ ప్రభుత్వంలో ఆలయాల నిర్మాణాలకు నిధులను మంజూరు చేయించారు. సంబేపల్లె మండలంలో సిజిఎఫ్ నిధులతో 6 పెద్ద ఆలయాల నిర్మాణాలకు రూ 5.46 కోట్లు, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 16 ఆలయాలకు రూ.1.60 కోట్ల నిధులు,మొత్తం కలిపి రూ 7.26 కోట్లను శ్రీకాంత్‌రెడ్డి మంజూరు చేయించారు.దాతలు, ప్రజలు, భక్తులను భాగ స్వామ్యులను చేసి సదరు ఆలయాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించడంలో శ్రీకాంత్ రెడ్డి సఫలీకృతులయ్యారు. స్వతహాగా భక్తి పరుడైన శ్రీకాంత్ రెడ్డి కృషితో రాయచోటి నియోజక వర్గంలోని ఆలయాలకు మహర్దశ కల్గింది.ముఖ్యంగా మిగతా 2లో

శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం







# రైల్వేకోడూరు తిరుపతి బస్టాండ్‌లో ఆకస్మికంగా మృతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న తిరుపతి బస్టాండ్లో తిరుపతికి ఆసుపత్రికి పోవు సందర్భంలో ఆకస్మికంగా పచ్చి రికులు వచ్చిన అనంతరం హాస్పిటల్ వారు తిరుపతికి పోవాలని సూచించడంతో వారు బస్టాండ్ కి వచ్చి బస్సు కోసం వేచి ఉండడంతో అక్కడ మృతి తల్లి అరచేతిలో అకస్మాత్తుగా ప్రాణాల పోవడం జరిగింది.తల్లి రోదనకు చుట్టుపక్కల స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ తల్లి రోదనకు వారి స్వగ్రామం అయిన ఎర్రగుంట కోటకు సంబంధించిన వారిని తెలిసింది. వారిని విచారించగా ఎర్రగుంట కోట నందు కొండేటి వారిగా తెలిసింది. మృతునికి 25 సంవత్సరాలు లోపల ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు.

# ఆత్మీయ విందులో చమర్తి



**(మొదటి పేజీ తరువాయి)**మాట్లాడుతూ విందులో పాల్గొనడం కంటే ఆత్మీయులను కలుసుకోవడం,వారి ఇంటి వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని,నాయకులు,కార్యకర్తల కష్టసుఖాలలో పాలు పంచుకోవడం చాలా ఆనందంతో పాటు,బాధ్యతను కలిగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.



# జగన్ హయాంలో ఆలయాలకు మహర్దశ

**(మొదటి పేజీ తరువాయి)**సంబేపల్లె మండలంలోని ఆలయాల జీర్ణోద్ధరణకు, అభివృద్ధికి భారీగా నిధులను ఆయన మంజూరు చేయించారు. ఆలయాల అభివృద్ధికి శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషిని సంబేపల్లె ప్రజలు మననం చేసుకుంటూ అభినంది స్తున్నారు.

**శ్రీకాంత్ రెడ్డి కృషితో శ్రీదేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం సర్వాంగ సుందరం**

సంబేపల్లె లోని శ్రీదేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయానికి శ్రీకాంత్ రెడ్డి కృషితో రూ 1.18 కోట్లు, సంబేపల్లెలో శ్రీగుహేశ్వరి పశుపతి నాథ ఆలయానికి రూ 1.22కోట్లు, శెట్టిపల్లె గ్రామం తిమ్మక్క గారిపల్లె వద్ద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ 1.50 కోట్లు,పెద్దబిడికి లో మారెమ్మ ఆలయ ప్రహరీకీ రూ 26 లక్షలు, రూ 25 లక్షలతో రామాలయం, ఆలయ పునః నిర్మాణం,దేవపట్ల గ్రామంలోని దేవపట్లమ్మతల్లి ఆలయానికి రూ 1.05 కోట్ల నిధులను శ్రీకాంత్ రెడ్డి మంజూరు చేయించారు. ఇందులో నల్లగంగమ్మ తల్లి ఆలయ నిర్మాణపు పనులు పూర్తయి అద్భుత శిల్ప కళానైపుణ్యంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఐసిఐసిఐ ఫౌండేషన్, దాతల సహకారంతో పెద్దఎత్తున మొక్కలు నాటడంతో ఆలయ పరిసరాలు పచ్చదనంతో అలరారుతు న్నాయి.రహదారి సౌకర్యం కోసం ఆయన కృషి చేసారు. రాజకీయ సంబంధంలేని వ్యక్తిని ఆలయ కమిటీ చైర్మన్ గా నియమింప చేశారు. శ్రీకాంత్ రెడ్డి కృషి, దాతలు,భక్తుల సహకారం తో శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ ఆలయ ఖ్యాతి మరింత విస్తరించింది. నేడు మొలకల పౌర్ణమి తిరుణాలకు ఆలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడింది.

# ఇసుకాసురులు,,,

**(మొదటి పేజీ తరువాయి)** ఇసుక దొరకడం ఇబ్బందిగా ఉండొచ్చు కానీ ఇసుక రీచ్ లను సొంతం చేసుకున్న వారికి మాత్రం ఎక్కడలేని ఆదాయాన్ని తెచ్చి పెడుతుంది. అయితే కుటుంబ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెడుతూ మిగిలిన చార్జీలు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసి ఆన్లైన్లో నమోదు చేసుకుని ఇసుక పొందవచ్చు అనేది ప్రభుత్వ విధానం. అయితే పెనగలూరు మండలంలో ఉన్న ఇసుక రేచుల్లో అసలు కూలీలే కనపడరు. ఇష్టారాజ్యంగా పెద్దపెద్ద హిటాచీలు, జెసిబి లతో నిత్యం టిప్పర్లు మూతతో గ్రామాలు దద్దరిల్లుతున్నాయి. వారికి కేటాయించిన రీచులలోనే రవాణా చేసుకోవాల్సిన అవసరం ఉన్నా అధికారులు మొదట్లో చూపినంత శ్రద్ధ ప్రస్తుతం చూపకపోవడంతో కొంతమంది ఇసుకసురుల పంట పండినట్లు అయింది. పెనమలూరు మండలంలోని ఇసుక రీచ్ లలో అసలు ఎటువంటి నిబంధనలు పాటించకుండానే ఇష్టారాజ్యంగా ఇసుకను అక్రమ రవాణా చేస్తూ, నిబంధనలు గాలికి వదిలేసి పక్క జిల్లాలకు పక్క రాష్ట్రాలకు కూడా ఇసుక తరలిస్తున్నారని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. మరి సామాన్యులు కూడా ఎటువంటి నిబంధనలు పాటించకుండా ప్రకృతి పరంగా దొరికే ఇసుకను పొందేందుకు ఒప్పుకొని అధికారులు ఇలాంటి అక్రమ రవాణాలను చేస్తున్న వారిపై మాత్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అర్థం కాని పరిస్థితి. ప్రతిరోజు వందలాది టిప్పర్లు అక్రమ రవాణాలో కొనసాగుతుంటే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఏమో కానీ ఇసుక అక్రమ రవాణాలో రోజు లక్షల రూపాయలను ఇసుకాసురులు దోచుకుంటున్నారు. మరి సామాన్యులకు కనిపిస్తున్న ఈ అక్రమ రవాణా అధికారులకు ఎందుకు కనిపించడం లేదు అర్థం కాని పరిస్థితి. బహుశా అధికారం ఉన్న నాయకుల ఒత్తిడో లేక మనకెందుకులే అని వదిలేస్తున్నారో మామూళ్ల మత్తులో తూగుతున్నారో తెలియదు కానీ రాత్రి పగలు అనే తేడా లేకుండా గ్రామాలలో ప్రజలు ఇబ్బంది పడేలా కొత్త కొత్త దారులు వేసుకుని మరి ఇసుకను దోచుకుని అక్రమ రవాణా చేస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు.

**ఇష్ట రాజ్యాంగ లోడింగ్,,,**

ఒక్కొక్క వాహనానికి ఇన్ని టన్నులు అని ప్రభుత్వం నిర్ణయించి ఆదేశాలు జారీ చేస్తే పెనగలూరు మండలం నారాయణ నెల్లూరు, కోమంతరాజపురం తో పాటు ఇసుక రీచ్ లో జారీ చేయని, రవాణాకు అనుకూలంగా ఉన్న ప్రదేశాలలో కూడా ఇసుకను అడ్డగోలుగా యంత్రాలతో తవ్వేస్తూ ఒక్కొక్క వాహనంలో పరిమితికి మించి రెండు రెట్లు అధికంగా లోడింగ్ చేస్తు తరలించుకుని వెళ్తున్నారు. అయితే గతంలో ఉన్న విధానానికి ప్రస్తుతం ఉన్న విధానానికి ఎటువంటి తేడా లేదని, ఉచిత ఇసుక విధానం అని చెప్పినా స్థానికంగా ఇసుక దక్కే అవకాశాలు లేవని, అదే ఇతర జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు తరలిస్తే ఇసుక రీచ్ ల వారికి భారీగా వచ్చే ఆదాయం కోసం అడ్డగోలు తవ్వకాలతో సరిహద్దులను కూడా చెరిపేస్తూ ఎక్కడపడితే అక్కడ ఇసుకను దోచుకొని బాగానే వెనకేసుకుంటున్నారు. మరి ఒక్క పెనగలూరు మండలంలోని కాకుండా అన్నిచోట్ల ఇదే తంతు కొనసాగుతుంది. మరి ప్రకృతి పరంగా దొరికే ఇసుకను కూడా ప్రజలు ఉచితంగా పొందే అవకాశం ఉన్నా ఎవరికి మేలు చేయాలని ఇలాంటి విధానాన్ని తీసుకువచ్చారో తెలియదు కానీ ప్రభుత్వ విధానాలను తుంగలో తొక్కి అనేకమంది ఇసుకాసురులు కోటీశ్వరులు అవుతున్నారు. మరి అధికారులు కూడా వారి బాటలో పైనుంచి కోటీశ్వరులు అవ్వాలనుకుంటున్నారో లేక నిబంధనలను పాటించిన వారిపై చర్యలు తీసుకొని తమ ధర్మం నిర్వహిస్తారో చూడాలి.

**గ్రామాలలో తీవ్ర ఇబ్బందులు,,,**



ఒక సమయం సందర్భం లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుండడం, ఎక్కడపడితే అక్కడ తమకు అనుకూలంగా రోడ్లను తయారు చేసుకొని నిత్యం టిప్పర్ల మోతతో పెనగలూరు మండలంలో గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక రీచ్ లకు సంబంధించి ఒక విధి విధానం ఉన్న ప్రస్తుతం ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో ఎలా పడితే అలా రవాణా కొనసాగుతుంది. మరి ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన ఉచిత విసుక విధానం ప్రజలకు ఉపయోగపడుతుందో లేదో తెలియదు కానీ ఇసుకని అడ్డం పెట్టుకొని మాత్రం అనేకమంది స్వల్ప కాలంలోనే కోటీశ్వరులు అయ్యేలా రవాణా కొనసాగుతుందని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఎలా ఉన్నా పెనగలూరు మండలంలో మాత్రం ఇసుక బంగారం అయింది. అలాగే ఆ బంగారం రవాణా చేసే సమయంలో సామాన్యులు ఇబ్బందులు పడటంతో పాటు, అక్రమ రవాణా తో ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేస్తూ వ్యవహరిస్తున్న తీరు నిజంగా బాధాకరం. మరి ఇప్పటికైనా ప్రభుత్వ ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకుంటారో లేక ప్రభుత్వంతో పనిలేదు తమకు తమ ధనార్ధనే ముఖ్యమని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారో వేచి చూడాలి. మొత్తానికి ఆదేశాలు ప్రభుత్వాంటివి అడ్డగోలు పనులు మాత్రం ఇసుక రీచ్ నిర్వాహకులవి.




# రైతుల పాలిట గుదిబండలా టమోటా



**కలకడ, మేజర్ న్యూస్:** టమోటా సాగు రైతులు పాలిట గుదిబండల మారుతుందా లేకుంటే వారి సాగే వారిని నట్టేట ముంచుతుందా అనే విధంగా కలకడ, గుర్రంకొండ మండలాలలో టమోటా సాగు కొనసాగుతుంది. దుక్కి దున్నినప్పటి నుంచి టమోటా సాగు చేతికే వచ్చేవరకు సన్నకారు రైతుకు 2.5 లక్షల నుంచి పెద్ద రైతుకు 5లక్షల వరకు ఖర్చు అవుతుందని తీరా పంట చేతికి అందిన తర్వాత 15 కేజీల బాక్స్ 30 నుంచి 50 లోపు ధర పలుకుతుందని టమోటా రైతులు వాపోతున్నారు. అయిదారు నెలల నుంచి ఇదే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కలకడ గుర్రంకొండ చిన్న మండెం తదితర మండలాల్లో టమాటా నే ప్రధాన పంటగా పండిస్తున్నారని కనీస ధర లేక సన్నకారు రైతులు వడ్డీకి తెచ్చి పంటలు పండిస్తున్నారని గిట్టుబాటు ధర లేక రైతులు వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు టమోటా రైతుల పట్ల ప్రభుత్వము ప్రత్యేక దృష్టి సాదిచ్చి గిట్టుబాటు ధర ఇప్పించాలన ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు పంట నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నారు.





## భారతావని ముద్దుబిడ్డ వీర జవాన్ మురళీ నాయక్

**- నివాళులర్పించిన జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సిందూరులో భాగంగా పాకిస్తాన్ ఉగ్రదాడిలో అమరుడైన భారతమాత ముద్దుబిడ్డ మురళి నాయక్ భౌతిక కాయానికి ఆదివారం మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం చెందడం అత్యంత బాధాకరమన్నారు.శోకతప్తులైన వారి కుటుంబీకులకు దేశ ప్రజల తరఫున,మదనపల్లి నియోజకవర్గం ప్రజల తరఫున,మదనపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ తరపున తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేశభద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీ నాయక్ త్యాగాన్ని మరువలేమన్నారు.ఇదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా భారతదేశాన్ని కాపాడడానికి ముందంజలో ఉండాలని ప్రతి ఒక్కరు కుల,మత,భేదాలు లేకుండా భారతదేశాన్ని మనం కాపాడాలన్నారు. అదేవిధంగా మురళి నాయక్ తల్లితండ్రులకు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురళి నాయక్ ఘన నివాళి అర్పించిన మార్కెట్ యార్డ్ కమిటీ...




**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మార్కెట్ కమిటీ కార్యాలయంలో జమ్మూ కాశ్మీర్ లో భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత సైనికుడు మురళి నాయక్ అమరులు కావడంపై ఆదివారం మార్కెట్ యాడ్ కమిటీ సిబ్బంది ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ వాళ్ళు మన మీద జరిపిన కాల్పుల్లో సైనికులు అమరులు కావడంచాలా బాధాకర మని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సునీల్, రాజు, అమర, అరవింద్, మౌలాలి, ఆశ్రఫ్,నాసర్, సైఫులా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మకు వందనం కార్యక్రమం





**- ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ భాగ్యమ్మ**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఆదివారం మాతృభాష దినోత్సవాన్ని అమ్మకు వందనం అనే ప్రోగ్రాం ప్రాజెక్టు పరిధిలోని 7 అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించారు.సిడిపిఓ భాగ్యమ్మ హాజరై అమ్మక వందనం కార్యక్రమానికి హాజరై పిల్లలకి,తల్లుల ద్వారా ఆశీర్వాదం అందించడం,పిల్లల పెంపకం గురించి తల్లిదండ్రులలో మార్పు తీసుకురావాలని పిల్లల క్రమశిక్షణ విధానం అన్నింటిని తల్లులకు వివరించడం జరిగింది.ప్రీస్కూల్ పిల్లలందరూ కూడా అంగన్వాడీ కేంద్రానికి చేర్పించాలని వారికి తగిన ప్రీస్కూల్ మెటీరియల్స్ అంగన్వాడి కేంద్రాల్లో అందజేయడం జరిగింది.పిల్లల చేత అమ్మబొమ్మలు వేయించి అందులో రంగులతో తీర్చిదిద్దడం పిల్లల చేత చేయించడం జరిగింది. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హిజాద్ ప్యారీ,అంగన్వాడి కార్యకర్తలు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షర నీరాజనం

**వీరబల్లి,మేజర్ న్యూస్:** తల్లి–ఓ చిన్న పదం! కానీ ఈ పదంలో ప్రపంచం అంతా ఉంటుంది. శ్వాస మొదలైన క్షణం నుంచి మనిషి జీవితాన్ని నడిపిస్తూ,అర్థం చెబుతూ, అర్థవంతం చేస్తూ తోడుండే శాశ్వత నిధి తల్లి. మన మాటలను ముందే అర్థం చేసుకునే హృదయం, మన అవసరాలకు ముందు తెలుసుకునే గుణం, మన తప్పులకూ క్షమించే గొప్ప స్వభావం మాతృమూర్తి సొంతం.

## నాణ్యమైన విద్య అర్చన విద్యా సంస్థలకే సాధ్యం

**-32 మంది వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులును, ముగ్గురు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం హర్షణీయం**

**-అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ మదనమోహన్ రెడ్డి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్ రాయచోటి అర్చన విద్యాసంస్థలని పశుసంవర్ధక శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ అన్నారు.ఆదివారం రాయచోటి పట్టణం గాలివీడు రహదారి మార్గంలో గల అర్చన విద్యాసంస్థల యందు కరెస్పాండెంట్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పశుసంవర్ధక డిప్లొమా ఉద్యోగ సాధకుల వేడుకలు మరియు కాన్వకేషన్ కార్యక్రమం,ఆకడమిక్ అచీవ్ మెంట్ 2024 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 50 మంది విద్యార్థులకు కాన్వకేషన్స్ ను ప్రదానం చేసి దుస్సాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ అర్చన విద్యాసంస్థల యందు వెటర్నరీ డిప్లొమా కోర్సును అభ్యసించిన విద్యార్థులు ఏక ప్రయత్నంలోనే వెటర్నరీ అసిస్టెంట్ పోస్ట్ లకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎన్నిక కావడం హర్షణీయమన్నారు. మూగ జీవాల పట్ల విధులను సక్రమంగా నిర్వహించి,సేవలు చేస్తుండడం అభినందనీయమన్నారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు కొత్త కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకు వచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న అర్చన కరెస్పాండెంట్ మదన మోహన్ రెడ్డి కృషి అభినంద నీయమన్నారు. డైట్ లెక్చరర్ మడితాటి నరసింహా రెడ్డి మాట్లాడుతూ అర్చన విద్యాసంస్థల యందు ఈ ప్రాంతాలతో పాటురాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి వచ్చి అర్చన విద్యాసంస్థలలోని వెటర్నరీ డిప్లమో కోర్సులో చేరుతుండడం రాయచోటి కే గర్వకారణమన్నారు. కరెస్పాండెంట్ పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోస్టులు సాధించిన వారు ఇంతటితోనే ఆగకుండా రానున్న రోజుల్లో ఉన్నత విద్యలను అభ్యసించి, పోటీ పరీక్షలకు సిద్ధం అయి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.అర్చన విద్యాసంస్థలలో వెటర్నరీ డిప్లమో తో పాటు బి ఎస్సీ నర్సింగ్, బాచ్యులర్ ఆఫ్ ఫిజియో తెరఫీ, బీఎస్సీ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, వివిధ పారా మేడికల్ కోర్సులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. డిఫెన్స్ లో వందలాది మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, డిఎడ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న వారు అధిక సంఖ్యలో టీచర్ పోస్టులు పొందారన్నారు. ప్రిన్సిపాల్ మౌలాలి మాట్లాడుతూ అర్చన విద్యాసంస్థలు 2001 వ సంవత్సరం నుంచి ఎంతో మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులునింపాయన్నారు.ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల డైరెక్టర్ పాపిరెడ్డి లక్ష్మీ, డా ప్రసాద్, లెక్షరర్లు మరియు స్టాఫ్ అనీల్ కుమార్, డా రాజశేఖర్ అధ్యాపకేతర సిబ్బంది రాజశేఖర్ నాయుడు,మాధవ రెడ్డి, ముత్యాల దేవి, శ్రీకాంత్ రెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా నరసింహ జయంతి ఉత్సవములు





**పుల్లంపేట,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేటలో శ్రీ సాయిబాబా దేవస్థానం నందు నరసింహ జయంతి సందర్భముగా పెంచలకోన పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో శ్రీ ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీ నరసింహ స్వాముల వారికి పంచామృత అభిషేకములు విశేష పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రము స్వామి వారు గ్రామ ఉత్సవమునకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలకు హజ్ యాత్ర పరమ పవిత్రమైంది

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి – మదనపల్లి నుండి 56 మంది యాత్రకు ప్రయాణం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ముస్లిం మైనారిటీలకు హజ్ యాత్ర ఎంతో పవిత్రమైందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లి పట్టణం జామియా మసీదు నందు 56 మంది యాత్రికులు ప్రార్థనలు ముగించుకొని హజ్ యాత్రకు వెళుతున్న సందర్భంగా వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుఖసంతోషాలతో అల్లా దయతో యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకొని,సంతోషంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హజ్ యాత్రికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు.అనంతరం ఏపీ హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే వారికి హజ్ కమిటీ అన్ని వసతులు కల్పిస్తోందని,వారు ఇక్కడ బయలు దేరినప్పటి నుండి తిరిగి వారి స్వస్థలాలకు చేరుకునేంతవరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.గతంలో ఎవరు హజ్ యాత్రికుల కొరకు ఇటువంటి మెరుగైన సౌకర్యాలు కల్పించలేదన్నారు.ఆ అల్లా కృపాకటాక్షలతో హజ్ పర్యటన విజయవంతంగా పూర్తి కావాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో హజ్ యాత్రికులతోపాటు ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన



**మదనపల్లి రూరల్,మేజర్ న్యూస్ :** మాతృమూర్తుల దినోత్సవం సందర్భంగా వెల్ విషర్స్ అండ్ ఫ్రెండ్స్ 2 సపోర్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మదనపల్లె ప్రభుత్వ రక్తనిధికేంద్రం నందు నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనుహస్పందన లభిం చింది.ఈ కార్యక్రమంలో 38 మంది రక్త దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్.ఐ. రమాదేవి మాట్లాడుతూ "అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేయాల నుకున్నా లేదా రక్తం అవసరమైనా దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రక్తదాతల వివరాలు కలిగిన వెబ్‌సైట్ మరియు మొబైల్ ఆప్ ఫ్రెండ్స్ 2 సపోర్ట్‌లో పేర్లు నమోదు చేయాలని కోరారు. స్వచ్ఛంద రక్తదాతలం దరికీ బహుమతులు అందజేశారు.వెల్ విషర్స్ నిర్వహకులు గిరీష్ మాట్లాడుతూ ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విజయ,నవ్య,రెడ్డి శేషు, భాను ప్రకాష్,లక్ష్మీపతి,మురళీకృష్ణ,వంశీకృష్ణ, గిరీ ష్‌నల్లగుట్ల,బ్లడ్‌బ్యాంకుసిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులే కళాశాలకు పట్టుకొమ్మలు : డా. సుధాకర్ రెడ్డి

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీ సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ రాయచోటికు చెందిన ఈ ఈ ఈ 2011–2015 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కళాశాల పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ, "గెట్ టుగెదర్" కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థిగా గడిపిన రోజుల జ్ఞాపకాలను పునఃస్మరిం చుకుంటూ, కళాశాల అభివృద్ధిలో తమ భాగస్వామ్యాన్ని చాటి చెప్పారు.ఈ సందర్భంగా డా. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, "ఇది కేవలం నిర్మాణం మాత్రమే కాదు – ఇది కళాశాల పట్ల ఉన్న ప్రేమ, విశ్వాసానికి నిదర్శనం. ఇటువంటి కార్యక్రమాలు పాఠశాల–విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధాన్ని బలపరుస్తాయి" అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా. బాలాజీ మాట్లాడుతూ, "పూర్వ విద్యార్థుల



కృషి కళాశాల వారసత్వాన్ని ప్రతిబింబించే చిరస్మరణీయ చిహ్నం. ఇది ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది" అని అన్నారు.అల్యూమిని అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "ఇది మొదటి మెట్టు మాత్రమే. భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతాం" అని నమ్మకం వ్యక్తం చేశారు.కళాశాల పూర్వ విద్యార్థుల తోడ్పాటుతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ, విద్యార్థి బంధానికి నిలిచే ఉత్తమ ఉదాహరణగా నిలుస్తోంది.ఈ వేడుకలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, అధ్యాపకులు, మరియు పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థి దశలో గడిపిన మధురమైన క్షణాలను వారు స్మరించుకుంటూ ఆనందం పంచుకున్నారు.

# క్రమశిక్షణ,విధేయతలను విద్యార్థులు పెంపొందించుకోవాలి

– ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సి.దీపా సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : విద్యార్థులు వినయం,విధేయత, క్రమశిక్షణలను పెంపొందించుకోవాలని సెంట్రల్ సిల్క్ బోర్డు మినిస్ట్రీ ఆఫ్ టెక్స్ టైల్స్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సి.దీపా పేర్కొన్నారు. పట్టణంలోని ప్రధాన శాఖ గ్రంథాలయం నందు జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులకు ఆదివారం గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ఆహ్వానం మేరకు ఆమె హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ దీప మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు పెద్దలపట్ల గౌరవం,సమాజంలో ఎలా మెలగాలనే అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.మన నడవడికే భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు. విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి చాలా చక్కగా నిర్వహిస్తున్నారని కితాబునిచ్చారు.అనంతరం ప్రముఖ మోటివేషన్ స్పీకర్ రామ్మూర్తి మాట్లాడుతూ పంచేకొద్దీ జ్ఞానం పెరుగుతుందన్నారు.విద్యార్థు లు గ్రంథాలయాలకు విచ్చేసి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరిగి విద్యార్థులు,యువత మొబైల్ ఫోన్లకు అలవాటు పడిపోతున్నారన్నారు.తరచూ గ్రంథాలయాలకు విచ్చేసి పుస్తకం పఠనాన్ని అలవర్చుకుంటే ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చునన్నారు.ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల ద్వారా ఉచిత విజ్ఞాన తరగతులను నిర్వహిస్తోందని,ఇందులో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు.కావున విద్యార్థులు వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అనంతరం సైంటిస్ట్ దీపాను గ్రంథాలయ అధికారిణి వసంతకుమారి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రెడ్డెప్ప,మదన్ మరియు గ్రంథాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**కలకడ,మేజర్‌న్యూస్ :** జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యు లు వడ్డేపల్లి రామచందర్ నేడు కాణిపాకంకు విచ్చే యడంతో బాస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు ,అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీని వాసులు, చిత్తూరు జిల్లా డివిఎంసి సభ్యులు వి.రాజ్ కుమార్ లు మర్యాద పూర్వ కంగా కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించారు. అనంతరం ఆయనతో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని అన్న మయ్య జిల్లా,చిత్తూరు జిల్లాలో జరుగుతున్న ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిణామాలపై చర్చించడం జరిగిందని, అట్రాసిటీ కేసుల్లో 41 నోటీస్ విషయంపై సంపూర్ణంగా చర్చించి అరెస్టు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ జాప్యం మరియు బాధితులకు రావాల్సిన కాంపంజేషన్ విషయంలో జరుగుతున్న లోపాలను ఆయనతో చర్చించడంతో దానికి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ సానుకూలంగా స్పందించి వచ్చే నెల జూన్ లో రాయలసీమ జిల్లాలలో పర్యటన చేసి అధికారులతో ప్రత్యేక సమా వేశాలు ఏర్పాటు చేసి తగు వివరాలను ప్రభుత్వానికి అందజేసి ఎస్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు తెలిపారని, వచ్చే నెలలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రాయలసీమ జిల్లాల పర్యటనలో అన్ని సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని పాలకుంట శ్రీనివాసులు తెలిపారు.

# మెగా మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన యువనేత ముక్కా సాయివికాస్ రెడ్డి





**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరు మండలం కోడూరు బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటలకు బిగ్ టీవీ మెగా మెడికల్ క్యాంప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ క్యాంప్‌ను రేడియంట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తిరుపతిలి సౌజన్యంతో ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపులో వివిధ విభాగాల్లో నిపుణులైన దార రెడ్డి వరప్రసాద్ బాబు ఎండి వైద్యులు ఉచితంగా సేవలు అందించారు. గ్రామ ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తేవడమే ఈ క్యాంప్ యొక్క ప్రధాన లక్ష్యమని రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ తనయుడు యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా క్యాంప్‌ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే సమాజం ఆరోగ్యానికి బీజం ఈ తరహా మెడికల్ క్యాంపులు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా నిర్వహించాలి. ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ తరఫున ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ మేము కట్టుబడి ఉంటాం" అని చెప్పారు. స్థానిక ప్రజలు ఈ క్యాంప్‌కు విశేషంగా స్పందించి, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్యాంప్ విజయవంతానికి సహకరించిన వైద్య బృందం, స్వచ్ఛంద సేవకులు, స్కూలు సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు, ప్రజలు పాల్గొన్నారు.




# తల్లిప్రేమ ఎంతో మధురమైంది,కమ్మనైనది

– వైకాపా కార్యాలయంలో ఘనంగా మాతృ దినోత్సవం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సృష్టికి మూలమైన అమ్మ ప్రేమ ఎంతో మధురమైందని వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాళ్లు పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆదేశాల మేరకు జాతీయ మాతృదినోత్సవాన్ని స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఘనంగా జరుపు కున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వైజయంతి,నాగమణి,శారదా రెడ్డి,వినూతా భాయి,మేరీ,శ్యామల,మంజుల,అపర్ణలు మాట్లాడుతూ పిల్లల ఆలనా పాలన చూస్తూ భర్త కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్న ప్రతి మహిళకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ పదం ఎంతో కమ్మనైనదని,బిడ్డలకు మంచి భవిష్యత్తు కోసం పరితపించే తల్లిని ప్రతి ఒక్కరూగౌరవించాలనిసూచించారు. అనంతరం మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కష్టాలను ఓర్చుకుని తన కుటుంబంకోసంఅహర్ని శలు శ్రమించే వారే మాతృమూర్తుల న్నారు. వారి సేవలు ఎంతో అమోఘమైనవనికొనియాడారు. ప్రతి ఒక్కరూ మాతృమూ ర్తులను గౌరవించాలని, వారి ఆలనాపాలనాచూడాలని పిలుపునిచ్చారు.

# నేటి నుంచి రేణుక ఎల్లమాంబ తిరుణాల మహోత్సవం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మాచుపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ జగజ్జనని శ్రీ రేణుక ఎల్లమాంబ అమ్మవారి తిరుణాల మహోత్సవ వేడుకల సందర్భంగా ఘనంగా ఏర్పాటు చేశారు మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ జగజ్జనని రేణుక ఎల్లమాంబ అమ్మవారి తిరుణాల మహోత్స వేడుకలు మే 12 తేదీ నుండి 16 తేదీ వరకు ఐదు రోజులు పాటు ఉత్సవ కార్యక్రమాలు జరుగుతాయి అని గ్రామ పెద్దలు తెలియ జేశారు సోమవారం తెల్లవారు జామున ధ్రుజారోహణ అంకురార్పణ మొదలు కొని మంగళవారం రాత్రి అమ్మవారి ఊరేగింపు బుధవారం అమ్మవారి కళ్యాణం గురువారం అమ్మవారికిబోనాలుతదుపరిరోజులలో అమ్మ వారికి వసంతాలు గ్రామోత్సవాలు వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఘనంగా ఏర్పాటు చేస్తున్నామని గ్రామ పెద్దలు తెలియజేశారు చుట్టుపక్కల ఉన్న పల్లె ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తరచూ త్రాగునీటితో ప్రజలు ఇబ్బందులు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** పెన్నా నదిలో నీరు ఉన్నప్పటికీ వాటిని ప్రజలకు అందించడంలో పంచాయతీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు అని చెప్పు వచ్చు ఒంటిమిట్ట మండలం కడప చెన్నై రహదారి మల్లీశ్వరిపురం వాసులకు గత వారం రోజులుగా త్రాగునీటి కోసం ఇబ్బందులుతప్పలేదుత్రాగునీరు తెచ్చుకోవాలంటే డబ్బులు పెట్టి మినరల్ వాటర్ కొనుగోలు చేయాల్సి వస్తుందని ఆ ప్రాంత వాసులు పేర్కొన్నారు. తరచూ తాగునీటి పైపులు పగిలి పోతున్న మరమ్మత్తులు చేయడంలో అధికా రులు నిర్లక్ష్యం వహిస్తున్నారని త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని ఆ ప్రాంతం మహిళలు తెలియ జేశారు. త్రాగునీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా వాటర్ ఐ ప్రెషర్ వలన పైప్ లైన్ పగిలిపోవడం జరిగిందని ,వాటికి మరమ్మతులు చేశామని వెంటనే త్రాగునీరుఅందిస్తామని గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడతామన్నారు.

# మాజీ మంత్రి విడుదల రజినిపై పోలీసుల దౌర్జన్యం బాధాకరం

– రాష్ట్ర వైఎస్సార్సీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయభాస్కర్



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్:** మాజీమంత్రి విడుదల రజినిపై పోలీసులు వ్యవహరించిన తీరు చాలా బాధాకరమని, ప్రపంచం మొత్తం మహిళలను గౌరవిస్తుంటే ఒక ఆంధ్ర రాష్ట్రంలోనే మహిళలను కించపరుస్తున్నారని రాష్ట్ర వైఎస్సార్సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయ భాస్కర్ పేర్కొన్నారు. రాయచోటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో పోలీసులు మహిళల పట్ల ఉన్న గౌరవాన్ని తగ్గిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చేదానికి మహిళల పట్ల ఎన్నో వాగ్దానాలు చేసి వాళ్ళని గౌరవిస్తామని మాట ఇచ్చి ఈరోజు వ్యవహరిస్తున్న తీరు చూస్తే చాలా బాధాకరమన్నారు. ఇదేనా ప్రజలకుమీరు ఇచ్చే సంకేతం ఓవైపు ఉగ్రవాదుల పైన భారతదేశం యుద్ధం చేస్తుంటే ఈ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తున్నాడన్నారు. ఈ రాష్ట్రంలో ఒక మహిళా మంత్రికే విలువ లేదంటే సామాన్య మహిళలకు ఎంత మటుకు మీరు గౌరవిస్తారన్నారు. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలంలో ఒక మహిళపై ఆసిడ్ దాడి చేసి రేప్ చేయడానికి ప్రయత్నిస్తే ప్రశ్నిస్తాను అన్న పవన్ కళ్యాణ్ కనీసం ఆ మహిళకి ఎలా ఉంది అని అడిగిన పాపాన పోలేదన్నారు. మహిళలకు మీద దాడులు సహించము అని ఆరోజుకు పెద్దపెద్ద డైలాగులు చెప్పిన పవన్ కళ్యాణ్ ఈరోజుఒక బీసీ మహిళ పైన ఇంత ఘోరంగా పోలీసులు వ్యవహరిస్తుంటే మీరు ఎందుకు నోరు ఎందుకు మెదపడం లేదన్నారు వైయస్సార్ పార్టీని ప్రశ్నిస్తున్నారు తప్ప మొదటినుంచి తెలుగుదేశంలో జరుగుతున్న తప్పులనుఏరోజైనాప్రశ్నించారా. ఇప్పుడుకూటమి ప్రభుత్వంలో జరుగుతున్న మహిళల పట్ల రేపులను దాడులను వ్యవహారాన్ని ప్రశ్నించారా ఒక రాష్ట్ర మాజీ మంత్రి విడుదల రజిని కి రక్షణ లేదంటే ఈ ఆంధ్ర రాష్ట్రంలో సామాన్య మహిళను ఎవరు గౌరవిస్తారో చెప్పండి పవన్ కళ్యాణ్అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు కేవలం రెడ్బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తున్నాడు తప్ప సూప్ సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా పక్కన పెట్టి లిక్కర్ మాఫియా ల్యాండ్ మాఫియా అని చెప్పి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడన్నారు. వైఎస్జగన్మోహన్‌రెడ్డి రెండు రూపాయల 59 పైసలకు కరెంటు యూనిటీ కొంటె ఈరోజు చంద్రబాబు నాయుడు నాలుగు రూపా యల 90 పైసలు కొని సంపద సృష్టిస్తాం అంటున్నారు. సంపద సృష్టి అంటే ఏమిటి కరెంటు బిల్లులు పెంచడం కాంట్రాక్టర్ల పేరుతో కోట్ల దండుకోవడమా అని ప్రశ్నించారు. బీసీ మహిళల కుట్టుమిషన్లలో కోట్లు దోచుకోవడమా వైన్ షాపులు పేరు చెప్పి టెండర్ల పేరుతో వేల కోట్లు దండుకోవడమే సంపద సృష్టి అంటే ఏమిటి కేవలం నారావారి సంపదేనా ఆంధ్ర రాష్ట్రానికిసంపదఏమన్నాఉందాలేదా జగనన్న నవరత్నాలు కార్యక్రమాలు చేస్తుంటే శ్రీలంక అవుతున్నది అన్నారు.

మాజీ మంత్రి విడుదల రజినిపై పోలీసులు వ్యవహరించిన తీరు చాలా బాధాకరం : సోషల్ మీడియాలో సంక్షేమ పథకాలు గురించి ఏమైనా ప్రశ్నిస్తే వాళ్ళను తీవ్రవాదులు మాదిరి అరెస్టులు చేయడం సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వంపై సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని సోషల్ మీడియాలో పెట్టేవాళ్ళు భయభ్రాంతులకు గురి చేయడం ఇదేనా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అని కౌన్సిలర్ జానం రాధా మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం మహిళల గౌరవంగా వ్యవహరించాలి లేదంటే భవిష్యత్తులో మహిళలందరూ ఏకమై కూటమి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెరికి పారేస్తారు అని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మిట్స్ ఈఏపీసెట్-2025 నమూనా పరీక్షకు అనూహ్య స్పందన

– 1629 విద్యార్థులు హాజరైనట్లు కళాశాల యాజమాన్యం వెల్లడి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఈఏపీసెట్–2025 ఆన్లైన్ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు అన్నమయ్య జిల్లా,మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఆన్లైన్ లో మోడల్ (ఈఏపీసెట్) ప్రాక్టీస్ పరీక్ష – 2025 ను విద్యార్థులకు ఆదివారం నిర్వహించారు.ఆన్లైన్ విధానంలో జరిగే ఈ పరీక్ష విద్యార్థులకు ఏవిధంగా ఉంటుందో,సరి అయిన సమయంలో విద్యార్థులు పరీక్షను ఎలా నిర్దేశించగలరో తెలియుటకు విద్యార్థులకు ఈ సదవకాశాన్ని మిట్స్ కళాశాల వారు ఉచితముగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మరియు మధ్యాహ్నం రెండవ విడత 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కళాశాల నందు అత్యాధునిక టెక్నాలజీలతో గల కంప్యూటర్లలో పరీక్షను నిర్వహించామని, ఉదయం 1139 మంది మధ్యాహ్నం 490 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు ఆయన అన్నారు. మొత్తం 1629 మంది విద్యార్థులు ఈ పరీక్షకు రాయచోటి, పీలేరు, కదిరి, పుంగనూరు, పలమనేరు, బి.కొత్తకోట మదనపల్లె నుండి విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో ప్రతిభ కనపరిచిన 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతి అందజేస్తామన్నారు.ఈపరీక్షకుసంబంధించిన ఫలితాలను వారం రోజులలో కళాశాల వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.మిట్స్.ఏసీ.ఇన్ నందు పొందుపరుస్తామని ఆయన వెల్లడించారు.

## రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కారు పత్రాలను విడుదల చేశారు.ఈ వారు మాట్లాడుతూ మే 17 నుండి 26 వరకు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జయ ప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ శిక్షణ తరగతులను మదన్ పల్లిలో 17 నుండి 26 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు తెలిపారు.

# ఘనంగా శ్రీ పెంచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు





**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలంలోని జేఎంజే కళాశాల ఎదురుగా వెలసిన శ్రీ పెంచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం బ్రహ్మోత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ జపం, నరసింహ హోమం, సుదర్శన హోమం, లక్ష్మీ హోమం, పూర్ణాహుతి, కుష్మాండబలి ఉత్సవ విగ్రహాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ సహస్రనామావళి, లక్ష్మీ సహస్రనామావళి, దీక్షాహోమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలను దొడ్డపనేని చంద్రశేఖర్ నాయుడు,ఆయన సతీమణి భారతి,కుమారుడు,రాజానాయుడు, కుమార్తె రాణి రుచిత లు, యజ్ఞం హోమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు సోమవారం తెల్లవారు జామున గరుడసేవ ఊరేగింపుతో ప్రారంభమై ఉదయం 9 గంటల నుంచి10-16గంటలలోపుమిధునలగ్నమందుశ్రీలక్ష్మి నరసింహ స్వామికళ్యాణమహోత్సవంజరుగుతుందన్నారు.కళ్యాణంలో పాల్గొనదలచిన వారు 1116 రూపాయలు చెల్లించాలన్నారు. రాత్రిపవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.





# తలసేమియా చిన్నారుల పాలిట ప్రాణదాతలు రక్తదాతలు

– ఆపరేషన్ సింధూర్ సంఘీభావంగా రక్తదాన శిబిరం – హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్ధిక్




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తలసేమియా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మదనపల్లి మెట్రో కాంప్లెక్స్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూ బక్కర్ సిద్ధిక్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో ఎంతో మంది చిన్నారులు రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని తలసేమియా గురించి అవగాహన చేస్తూనే తలసేమియా చిన్నారుల కోసం ఈ రక్తదానం శిబిరం నిర్వహించామని ఆపరేషన్ సింధూరులో అమరులైన దేశ సైనికులకు రక్తదాన శిబిరంతో సంఘీభావం తెలిపినట్లు పేర్కొన్నారు.గత 12 ఏళ్ల నుండి వేలాది మందిచే రక్తదానం చేపించి భవిష్యత్తులో కూడా మరింత మంది చే రక్తదానం ఆవశ్యకత తెలిసేలా తమ సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ బాలచంద్ర నాయుడు,రక్తనిధి సిబ్బంది కృష్ణ,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు పురుషోత్తం, దినకర్,కిరణ్,చైతు,సాంబ,రెడ్డి,చరణ్ ,దేవ రష్మిక,సమీర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ముందు దేశాన్ని తరువాత తల్లితండ్రులను ప్రేమించాలి

– ఆపరేషన్ సింధూరులో అమరులైన వీరజవాన్లకు నివాళి – ఏపీ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ






**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 మే మాసం సమావేశం ఆదివారం స్థానిక జీఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ ఆధ్వర్యం లో జరిగింది.ఇందులో భాగంగా సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు షౌకాత్ అలీ కుమారుడు ఎస్.ఎల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మహమ్మద్ గౌస్ ముఖ్య అతిథిగా హాజరై వయోవృద్ధులకు వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ,వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మార్పులపై చైతన్య పరిచారు.అలాగే దేశంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడులు నిరసిస్తూ భారత ప్రభుత్వం చేపట్టిన సింధూర్ ఆపరేషన్ నేపథ్యంలో మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడును గౌరవ అతిథిగా ఆహ్వానించి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ భారత్ పై చేసిన ఉగ్రదాడులను తిప్పి కొట్టడానికి భారత ప్రభుత్వం చేపట్టిన సింధూర్ ఆపరేషన్ కు సీనియర్ సిటిజెన్స్ సంఘీభావం తెలపడంపై హర్షం వ్యక్తం చేశారు.కుల మతాలకతీతంగా ప్రతి పౌరుడు యుద్ధసమయంలో దేశభక్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.అనంతరం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ స్పందిస్తూ జైజవాన్ జై భారత్ అంటూ నినాదాలు ఇచ్చారు.అనంతరం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లుగా ఉగ్రవాదంపై యుద్ధం చేస్తున్న భారత ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు.ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన సైనికులు,ప్రజలను భారతీయులందరూ గుర్తించు కొవాలని కోరారు.అలాగే వయోవృద్ధులుగా ఆరోగ్యాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ఉందని తమ ఆహ్వానాన్ని మన్నించి డాక్టర్ మహమ్మద్ గౌస్ హాజరై విలువైన సూచనలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.సీనియర్స్ సిటీజన్లుగా ఒత్తిడిని అధిగమించి ప్రశాంతంగా జీవనం సాగించడానికి ధ్యానం యోగ ప్రాధాన్యతను వివరించిన రవిశంకర్ గురూజీ యోగ మాస్టర్ రాజుకు ధన్యవాదములు తెలిపారు.అలాగే అసోసియేషనులో సభ్యత్వాన్ని తీసుకున్న మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసును సాదరంగా సీనియర్ సిటీజన్స్ కుటుంబంలోకి ఆహ్వానం పలికారు.మే నెల సమావేశానికి హాజరై జయప్రదం చేసిన అందరికి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మునిరత్నమయ్య,కార్యదర్శి కరుణాకర్,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,ఉపాధ్యక్షుడు జగన్ మోహన్,ప్రొఫెసర్ శ్రీనివాసులు,నాగరాజు,పెన్షనర్స్ పార్టీ నాయకులు సి.కె.శ్రీనివాసులు,తిమ్మయ్య,ధనలక్ష్మి,సరస్వతి,విశ్రాంత ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శివ శంకర్ రెడ్డి,రామ చంద్రయ్య,కంచర్ల చింటూతో పాటు పలువురు పాల్గొన్నారు.

# చైతన్య స్వచ్ఛంధ సంస్థలో అంతర్జాతీయ మాతృ దినోత్సవం

– హాజరైన వైకాపా రాష్ట్ర మహిళా కార్యదర్శి వీరంగి రేవతి




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఆదివారం అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అధ్యక్షత వహించగా,సంస్థ ప్రధాన కార్యదర్శి కవిత రాణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఆనంద వృద్ధాశ్రమం చైతన్య అనాధాశ్రమం బోధన,బోధనేతర సిబ్బందితోపాటు సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డాక్టర్ జివీఎస్ బాబు పట్నం గిరిజమ్మాల్ కృష్ణ చరణ్ తోపాటు ప్రత్యేక ఆహ్వానితురాలిగా వైకాపా రాష్ట్ర మహిళా కార్యదర్శి వీరంగి రేవతి విచ్చేశారు. పిల్లలుచే వేసిన నాటికలు ఆహుతలను ఆలోచింపచేసేలా చేశాయి. ఈ కార్యక్ర మంలో అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు మాట్లాడుతూ తల్లి గురించి ఒక కథ చెప్పారు. ఆ కథ ద్వారా చిన్నారులు తల్లిప్రేమ గురించి తెలుసుకుని కంట తడి పెట్టారు. ప్రధాన కార్యదర్శి కవితారాణి మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ మాతృ దినోత్సవం సరిహద్దులో కాపలా కాస్తున్న జవానులువారితల్లులకుఈమాతృ దినోత్సవం అంకితమని తెలియజేశారు. ఆశ్రమంలోని పిల్లల వేసిన నృత్యాలు, గేయాలు పెద్దల ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## బలిజిపల్లి గంగమ్మతల్లి సేవ సమితి ఆధ్వర్యంలో ఎలైట్ హాస్పిటల్ ఉచితవైద్య శిబిరం




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం స్థానిక ఎలైట్ హాస్పిటల్ శ్రీ బలిజిపల్లి గంగమ్మ తల్లి సేవ సమితి మరియు సోడిశెట్టి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఈరోజు ఉచితవైద్య శిబిరం నిర్వహించబడింది, అందులో భాగంగా ఎలైట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తపరీక్షలు, బిపి, షుగర్ టెస్టు,ఉచితమందులుపంపిణీ గొప్ప అనుభవజ్ఞులతో దాదాపు 250 పైచిలుకు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈరోజు రైల్వేకోడూరు లోని, సోడిశెట్టి బ్రదర్స్, జనసేన నాయకులు సభాపతి, గంగమ్మ తల్లి సేవ సమితి , తోపాటు ఎలైట్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ మురహరి, డాక్టర్ బాబురావు, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, డాక్టర్స్ శ్రీనివాసులు, డాక్టర్ నీలకంతేశ్వర్ అత్యవసర వైద్య నిపుణులుతో ఈ కార్యక్రమం జరిగింది . అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ఎలైట్ హాస్పిటల్ , కే సురేష్ బాబు, వెంకట శీను, కుమార్,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఏఐటియుసి కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశం




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలం ఏఐటీయుసీ కార్యాలయంలోఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి. ఏఐటియుసి. సిపిఐ. వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కనీస వేతనం 26,000 రూపాయలు ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ ఆపాలి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దు చేయాలి కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు రైల్వే కోడూరు నియోజకవర్గంకేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ ,జిల్లా అధ్యక్షులు మాధరాజు గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం రైల్వే కోడూరు కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం కోసం రైల్వేకోడూరులో అన్ని మండల కేంద్రాల్లో కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ఉద్యోగులు విధులు బహిష్కరించి భారీగా ప్రదర్శనలు సమ్మెను ఉధృతంగా తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీఎండిసిఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకురు మురళి. ఏఐటియుసినియోజవర్గ సహాయ కార్యదర్శి తుమ్మల కృష్ణ చైతన్యభారత కమ్యూనిస్టు పార్టీ నియోజవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండుగోల మనీ. భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సరోజినమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాండురంగయ్య, మల్లికార్జున ,యువజన సమైక్య నాయకులు నరసయ్య ,కార్మికులు నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు అని మాదరాజు గంగాధర్ ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన

– యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం పెద్దతిప్పసముద్రం,టి.సదుం బస్టాండ్ వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులు,క్యాన్సర్,దీర్ఘకాలిక కీళ్లు మరియు ఎముకల నొప్పితో బాధపడుతున్న వారికి వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయన్నారు. ఈసీజీ,ఎకో,ముందస్తుగా క్యాన్సర్ వ్యాధిని గుర్తించేందుకు పాప్ సీమర్ టెస్ట్ తదితర పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందన్నారు. సుమారు 100 మంది రోగులు పరీక్షలు చేసుకోగా ఇందులో 15 మందిని కంటి ఆపరేషన్,క్యాన్సర్ 2, ఎముకలు 2 శస్త్రచికిత్సలకు ఎంపిక చేయగా హాస్పిటల్ సిబ్బంది ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ చైర్మన్ పి.శ్రీనాథ్ రెడ్డి,స్థానిక సర్పంచ్ శారద (ముని),ఏఎన్ఎం నారాయణమ్మ,ఆశావర్కర్స్ టి.భ్రమరాంబ, సి.సుగుణ,యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు అనిల్, ఆదర్శ, శ్రావ్య,నాని,శ్రీనివాసులు పాల్గొన్నారు. భోజనవసతి మైక్ సెట్ సదుపాయం సదుం సర్పంచ్ ముని ఏర్పాటు చేశారు.



## ఎస్‌పిఎల్‌సి చర్చిలో మాతృ దినోత్సవం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ఎస్‌పిఎల్‌సి లూథరన్ చర్చి నందు ఘనంగా మాతృ దినోత్సవకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘంలోని స్త్రీలందరి చేత భారీ కేసును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ముఖ్యంగా పిసీసీ సంఘం చే మహిళలందరినీ సన్మానించి వారికిబహుమతులనుఅందజేయడం జరిగింది. అటు పిమ్మట ఫాస్టర్ ఇమ్మానియేల్ బాబు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ లేనిదే మనుగడ కూడా లేదని ప్రతి విషయంలోనూ స్త్రీలకు ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇవ్వాలని సృష్టిలో మాతృమూర్తి జననం చాలా గొప్పదని ఆయన అన్నారు. అనంతరం బైబిల్ గ్రంథంలోని స్త్రీలకు సంబంధించిన పలు విషయాలను గొప్ప విషయంగా భావించి మాతృమూర్తి విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సంఘ పెద్దలు పాలెం భాను, విజయ భాస్కర్ ప్రకాష్ ప్రభాకర్ సాల్మన్ తో పాటు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు

▪ అపరిశుభ్ర క్యాన్లలో నీరు సరఫరా ▪ రోజుకు లక్షల్లో వ్యాపారం ▪ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ▪ నిబంధనలు గాలికి శుద్ధి తక్కువ,రేటు ఎక్కువ



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్** : మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు ఇష్టారాజ్యంగా జరుగుతోంది. వేసవి రాగానే ఇదో వ్యాపారంగా మారిపోతోంది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే. వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. నియోజకవర్గంలో పదుల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్ లు ఉండగా., అందులో కేవలం ఒకటో, రెండో ప్లాంట్లకు మాత్రమే ఐఎస్ఐఐ అనుమతి ఉంది. మిగిలిన వాటికి ఎలాంటి అనుమతులు లేవు. అపరిశుభ్ర వాతావరంలో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా మినరల్ వాటర్ వ్యాపారం నిర్వ హిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ నిత్యం లక్షలాది రూపాయల నీళ్ల వ్యాపారం జరుగుతున్నా అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ప్లాంట్ల ఏర్పాటుకు నిబంధనలు ఇవే....వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్వ) నిర్దేశించిన ప్రమాణాలు పాటించాల్సి ఉంటుంది. మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు పలు శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మొదట పరిశ్రమలశాఖ, ఫుడ్ సెక్యూరిటీ, విద్యుజ్ఞాఖ, మున్సిపల్ లేదా సంబంధిత గ్రామ, మండల అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఐఎస్ఐఐ, గ్రౌండ్ పొల్యూషన్ శాఖ ఇలా మొత్తం 6 అనుమతులు పొందాల్సి ఉంటుంది. అదేవిధంగా నీటిని డబ్బాలలో నింపే ముందు డబ్బాలను శుభ్రం చేయాలి. శుద్ధిచేసేటప్పుడు ఫ్రీజర్ ఫిల్టరింగ్తో నీటిలో ఎలాంటి మలినాలు లేవని నిర్ధారణ అయ్యేంత వరకు ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి పరీక్షించాలి. మలినాలు, బ్యాక్టీరియా లేకుండా కు ద్ధిచేసే మెంబ్రియాలను వాడాలి. నీటిలో ఫ్లోరెట్సృతం 1.0 మిల్లీ గ్రాములలోపు ఉండేలా చూసుకోవాలి. నీటిని వేసవి కాలంలో రూ.లక్షలలో వ్యాపారం : నియోజకవర్గంలో వేసవికాలంలో కేవలం వీళ్ల ద్వారానే రూ.లక్షలలో వ్యాపారం జరుగుతోంది. నిత్యం లక్షలాది లీటర్ల నీటిని ప్రజలు వినియోగిస్తున్నారు. నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలలో ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా క్యాన్ 5 రూపాయలకు నీరు వస్తున్నా అది సరిపాక ప్రజలు మినరల్ వాటర్ వైపు మొగ్గుచూపుతుండడంతో శుద్ధ జలాల కోసం ప్రజలు ఎంతైనా ఖర్చు చేస్తున్నారు. కొళాయి నీటిపై ఉన్న అనుమానాల కారణంగా పేద ప్రజలు కూడా ఆర్వో ప్లాంట్ల వద్దకు వెళ్లి రూ.5 నుంచి రూ.10 ఇచ్చి బిందె నీరు కొని తెచ్చుకుంటున్నారు. స్వచ్ఛమైన నీటిని తాగితే రోగాలు దరిచేరవని భావించి, సంపాదనలో కొంత మొత్తాన్ని తాగునీటికి ఖర్చు చేస్తున్నారు. ఇదే అదనుగా బోరు నీటిని నేరుగా అమ్ముతూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారన్న పరిధిలోఅనుమతి లేనితాగునీటి అవసరాలను ఆసరా చేసుకుంటున్నారు నీటి వ్యాపారులు. నీరున్న ప్రాంతం.. రవాణాకు అనువుగా ఉండే ప్రదేశంలో గది అద్దెకు తీసుకుని బోరేసుకుంటారు, మూడు ఆటోలు, రెండువందల క్యాన్లుకొనుగోలు చేసి.. నలుగురు మనుషులను వర్కర్లుగా పెట్టుకుంటారు. ఉదయం లేచింది మొదలు పొద్దుపోయే వరకు మోటారుతో క్యాన్లలో నీటిని నింపుతూ... వీధుల్లో రయ్యిరయ్యి తిరుగుతూ విక్రయిస్తుంటారు. డబ్బులు పెట్టి కొంటున్నాం కదా.. మినరల్ వాటరే తాగుతున్నాం అనుకుంటారు వినియోగదారుడు. మినరల్ వాటర్ కాదు.. జనరల్ వాటర్ అనే విషయం తెలియదు. నియోజకవర్గంలోఅనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నా.... మూడు ప్యాకెట్లు ఆరు క్యాన్లుగా వ్యాపారం కొనసాగుతున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. పద్ధజల కేంద్రాలు సంబంధిత అధికారులు అనుమతి లేని ప్లాంట్ల వైపు కన్నెత్తి చూడకపోవడంతో వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. నియోజకవ్గంలో అనుమతి పొందిన ప్లాంట్ల ఒకటో రెండో ఉంటే లేనివే పదుల సంఖ్యలో ఉన్నాయనే ఆరోపణలు అడుగడుగునా పుట్టుకొచ్చాయి. పేరుకే శుద్ధజల కేంద్రాలు.. అమ్మే ప్రతివిమర్శలున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో ఇక్కడ అనుమతి లేకుండానే చాలా ఆర్వో ప్లాంట్లు పుట్టుకొచ్చాయి. నాణ్యత పాటించే ప్లాంట్లను వేళ్లమీద లెక్కించవచ్చు అంటే అతిశయోక్తి కాదు. కానీ.... అది సామాన్య ప్రజలకు మున్సిపాలిటీ చుక్కనీరు కలుషితమైనదే అన్న విమర్శలు వస్తున్నాయి. అధికారులుచూసీచూడనట్లు వినిపిస్తున్నాయి. వ్యవహరిస్తుండటంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. నీటివ్యాపారులు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. నియోజకవ్గంలో మినరల్ వాటర్ వ్యాపారం మూడు ప్యాకెట్లు, ఆరు క్యాన్లలా సాగుతోంది.

పట్టించుకోని సంబంధిత అధికారులు : నియోజకథంలో అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు యథేచ్ఛగా సాగుతున్నా.. అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడంలేదు. నిబంధనలు పాటించకుండా నీళ్ల వ్యాపారం చేస్తున్నా పట్టించుకునేనాథుడే కరువయ్యారు.



గ్రామ, మండల స్థాయిలలో రాజకీయ నేతల ఒత్తిళ్లు నెలనెలా తాయిళాలు అందుకొంటున్న అధికారులు ఇవేమీ పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. వేసవి రాగానే వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నెలనెలా భారీగా మామూళ్లు అందజేయడం వల్లే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవ హరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. తనిఖీలు చేయాల్సిన శాఖల అధికారులు సైతం గమ్మున ఉంటున్నారంటేమామూళ్లు ఏ స్థాయిలో అందుతున్నాయో అర్థమవుతోంది. జిల్లాస్థాయి కమిటీ అనుమతితో ప్లాంట్లను ఏర్పాటుచేయాల్సిఉండగా గల్లీస్థాయిలోనే వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు అనారోగ్యం బారినపడే అవకాశం ఎంతైనా ఉందని, బ్యాక్టీరియా వృద్ధి చెంది గొంతు నొప్పి, కలరా, ఇతర వ్యాధులు సాకే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా అనుమతిలేని వాటర్ ప్లాంట్ల పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

# అత్యాధునిక సబ్ కలెక్టర్ భవనాలు ప్రారంభం



**రాజంపేట,మేజర్ న్యూస్** : రాజంపేట సబ్-కలెక్టరు కార్యాలయం యొక్క పాత భవనములు కాలానుగుణంగా దెబ్బతిన్న కారణంగా, సదరు భవనములకు అవసరం అయిన మరమత్తులు చేస్తూ ప్రస్తుత పరిస్థితులకు అవసరం అయిన రీతిలో నూతనంగా కొన్ని మార్పులు చేర్పులు చేస్తూ సదరు కార్యాలయంనకు నూతనికరణ చేయబడినది. సదరు నూతనికరణ కావించబడిన భవనములకు ఐఎస్ఓ సర్టిఫికేట్ పొందడం జరిగినది. ఆదివారం శ్రీమతి వైకోమ్ నైదియా దేవి, సబ్ కలెక్టర్ అధ్వర్యంలో శ్రీ ఆధర్శ రాజేంద్రన్, సంయుక్త జిల్లా కలెక్టరు చే ప్రారంభించారు. ఈ కార్యక్రమంనలో మదనపల్లి సబ్-కలెక్టరు మేఘ స్వరూప్ గౌరవ అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమమునకు రాజంపేట రెవెన్యూ రెవెన్యూ డివిజన్ కు సంబంధించిన తహశీల్దార్లు, వారి సిబ్బందిసబ్-కలెక్టరు,రాజంపేట సిబ్బంది హాజరయ్యారు





## ఘనంగా టిడిపి నాయకుడు జన్మదిన వేడుకలు..

**ములకలచెరువు, మేజర్న్యూస్** : ములకలచెరువు మండల కేంద్రంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కట్టా దొరస్వామి నాయుడు పుట్టిన రోజు వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహ రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, వక్స్ బోర్డు సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్, గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థల అధినేత రమ ణారెడ్డి,రాటకొండ మధుబాబు, ఆర్. జె. వెంకటేష్, రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడు పి. సురేంద్ర యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓబులేసు, విజయ భారతి స్కూల్ సేతు, కట్ట గోవింద నాయుడు, పాలగిరి సిద్ధ, మౌలా, సుధాకర్ నాయుడు, పొతబోలు సర్పంచ్, వాల్మీకి రాష్ట్ర నెంబర్ ప్రభాకర్, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖ, సంతోషాలతోఉండాలనిటిడిపినాయకులు ఆశీర్వదించారు.




## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664